




# మనం

మెదక్ | సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం | 4 | ఫిబ్రవరి | 2026 | పేజీలు 5 | www.manamepaper.com

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

# వేగవంతం చేయాలి

### రాష్ట్ర హౌసింగ్ సెక్రెటరీ , ఎం.డీ వీ.పీ గౌతమ్

ఇందిరమ్మ గృహ లబ్ధిదారులందరూ నిర్దేశిత గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత పటిష్టం చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ కార్యదర్శి, మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ కార్యదర్శి మరియు మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ మంగళవారం జిల్లాలోని సదాశివపేట, కోహిర్ , జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లోనీ గ్రామాలలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

సంగారెడ్డి, ఫిబ్రవరి 03 మనం న్యూస్ ప్రతినిధి : ఈ సందర్భంగా లబ్ధిదారులను కలిసి ఇసుక సరఫరా, బిల్లుల చెల్లింపులు, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ దశలను బట్టి వెంటదివెంట బిల్లులు చెల్లిస్తున్నామని, ఎలాంటి


- మిగతా 2వ పేజీలో..


3

## సమన్వయంతో

# పని చేయండి

### పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పిలుపు

సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని ఐదో వార్డుకు చెందిన ఏఐఎంఐ ఎం పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీలో చేరారు సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే గ్రాఫ్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బాసిత్ ఐదో వార్డ్ టిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి యూనిస్ ఆధ్వర్యంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సమక్షంలో అధికారికంగా టిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ టిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.



## కారణాలు చెప్పొద్దు కాంగ్రెస్ అభ్యర్థులను

# గెలిపించుకొని రండి

### వార్డుల్లో సమస్యలని పరిష్కరించే బాధ్యత నాది

### కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేసిన జగ్గారెడ్డి



2

సంగారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 38 వార్డుల్లో అభ్యర్థులను గెలిపించుకోవాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు అభ్యర్థులు ఎలాంటి కారణాలు చెప్పవద్దని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని వచ్చినట్లయితే సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి వార్డులను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

–సంగారెడ్డి ఫిబ్రవరి 3 మనం న్యూస్ ప్రతినిధి

## ఘనంగా అంతర్జాతీయ

# క్యాన్సర్ దినోత్సవం

అంతర్జాతీయ కేన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా ప్రాంగణం, సంగారెడ్డిలో నీ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.





వివరాలు 2లో..

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి



ఆలస్యం లేకుండా త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రగతిపై హౌసింగ్ అధికారులు, ఎంపీడీవోలు, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల క్షేత్రస్థాయి పరిస్థితిని మండలాల వారీగా హౌసింగ్ ఎం.డీకి వివరించారు. జిల్లాకు 12,479 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, వాటిలో 8081 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, అందులో 6549 ఇండ్లు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని తెలిపారు. లబ్ధిదారులకు నిర్మాణ దశల వారీగా బిల్లులు వెంటవెంటనే మంజూరు చేస్తున్నామని, ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు ఆర్థిక స్తోమత లేని లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణం అందిస్తూ నిర్మాణ పనులు చేపట్టేలా ప్రోత్సహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే 1930 మంది లబ్ధిదారులకు రూ.21 కోట్ల మేర రుణాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డీ వీ.పీ.గౌతమ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ లబ్ధిదారులందరూ తప్పనిసరిగా ఇల్లు కట్టుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకుని అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం చేపట్టేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరగాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులకు ఎలాంటి నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. జిల్లాలో అనేక మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల పురోగతి సంతృప్తికరంగా ఉందని, అయితే కొన్ని మండలాల్లో నిర్మాణాలు మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రౌండ్ కాని ఇళ్లను వెంటనే గ్రౌండ్ చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో సుమారు 4,000 ఇండ్లు రూఫ్ లెవెల్‌లో ఉన్నాయని, వాటిని మార్చి 31లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందుకు ఏఈలు, ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేయాలన్నారు. మోడల్ హౌస్‌లు పూర్తికాని ప్రాంతాల్లో ఎంపీడీవో కార్యాలయాల్లో హౌసింగ్ ఏఈలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎంపీడీవోలు ఇందిరమ్మ ఇళ్లను సూపర్ చెక్ చేయాలని, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి నిర్మాణానికి సంబంధించిన అన్ని అంశాల్లో సరైన సలహాలు, సూచనలు ఇస్తూ మోటివేట్ చేయాలని సూచించారు. న్యూ టెక్నాలజీ ద్వారా తక్కువ ఖర్చుతో నిర్మించిన ఇళ్లను ఇందిరమ్మ క మిటీ సభ్యులు, సర్పంచులు, లబ్ధిదారులకు చూపించి అపోహలను తొలగించాలని తెలిపారు. అదేవిధంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కాలనీలకు సంబంధించిన అన్ని ఎంబిలు రికార్డు చేసి, లబ్ధిదారులకు స్వాధీనం చేయని ఇండ్లన్నింటిని హౌసింగ్ శాఖకు స్వాధీనం చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ ఏజెన్సీలకు ఆదేశించారు. రెండు నెలల్లోగా ఫైనల్ స్టేజీలో ఉన్న అన్ని ఇండ్లు పూర్తిచేసి, లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో హౌసింగ్ జిల్లా పీడీ చలపతిరావు, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ డీఈలు, ఈఈలు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.





## కారణాలు చెప్పొద్దు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని రండి

సంగారెడ్డి ఫిబ్రవరి 3 మనం న్యూస్ ప్రతినిధి : అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం పూర్తి చేయిస్తానని అన్నారు. మీ వార్డుల్లో ఉన్న అభ్యర్థులను గెలిపించడంతోపాటు మిగతా వార్డుల్లో పరిచయం ఉన్న వాళ్లను కూడా గెలిపించేలా కార్యకర్తలు ప్రచారం చేసి గెలిపించాలని సూచించారు. ఎన్నికల తర్వాత కారణాలు చెప్పవద్దని అభ్యర్థులను గెలిపించుకొని రావడమే మీ బాధ్యత అని అన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి 38 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి అని కోరారు ఐదో వార్డు చెందిన అవకాశం కల్పిస్తానని ఆ వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకొని రావాలని పేర్కొన్నారు.




## పార్థివదేహానికి నివాళులర్పించిన ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం

జహీరాబాద్ ఫిబ్రవరి 3 మనం న్యూస్: జహీరాబాద్ పట్టణం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దివంగత ఆర్.బక్కయ్య గుప్త సతీమణి మరణించిన విషయం తెలిసి ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం మంగళవారంనాడు వారి ఇంటికి వెళ్లి, పార్థివదేహానికి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్. బస్వరాజ్, విజయ్ కుమార్, గోపిరాజ్, వీరేశలింగం,యం.డి.మజిద్,చెంగల్ జైపాల్, తదితరులు ఉన్నారు.



## జహీరాబాద్ మునిసిపల్ ఎన్నికల బరిలో 174 మంది అభ్యర్థులు

జహీరాబాద్ ఫిబ్రవరి 3 మనం న్యూస్: జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల బరిలో మొత్తం 174 మంది అభ్యర్థులు పోటీ చేయనున్నారు. వీరిలో వివిధ పార్టీల నుంచి పోటీ చేసే అభ్యర్థుల కంటే స్వతంత్రంగా పోటీ చేసే అభ్యర్థులే ఎక్కువ స్థానాల నుంచి పోటీ చేస్తున్నట్లు కనబడుతోంది. వారు ఆశించిన మేరకు తాము కొనసాగిన పార్టీల నుంచి పోటీ చేసేందుకు గాను బి-ఫారాలు పొందలేకపోవడంతో చాలామంది అభ్యర్థులు స్వతంత్రంగా పోటీ చేస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉ న్నాయి. జహీరాబాద్ మునిసిపల్ పరిధిలో మొత్తం 37 వార్డులు ఉన్నాయి. ఈ 37 వార్డులకు గాను ఈనెల 11వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలు ఉ దయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగుతాయి. ప్రస్తుతానికి నామినేషన్ల పర్వం పూ-ర్తయింది. మొత్తం మీద మున్సిపల్ ఎన్నికల తాలూకు ఓ కీలక ఘట్టం ముగిసింది. ఇక ఎన్నికల రణరంగంలో అభ్యర్థులు తాడోపేడో తేల్చుకోనున్నారు. ఏఏ పార్టీల నుంచి అభ్యర్థులు పోటీ చేయనున్నారో, వారి తాలూకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆప్ పార్టీ నుంచి ఇద్దరు అభ్యర్థులు పోటీ చేయనున్నారు. బిజెపి తరఫున మొత్తం 27 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. సిపిఐ పార్టీ నుంచి ఇద్దరు, సిపిఐ ఎం పార్టీ నుంచి ఒకరు, కాంగ్రెస్ పార్టీ తరఫున 37 మంది, మజ్లిస్ పార్టీ తరఫున 14 మంది, బిఆర్ఎస్ పార్టీ తరఫున 37 మంది, జనసేన పార్టీ నుంచి ఇద్దరు, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి ఒకరు పోటీ చేస్తున్నారు.

## జహీరాబాద్ మున్సిపల్ బీజేపీ అభ్యర్థులు వీరే

జహీరాబాద్ ఫిబ్రవరి 3 మనం న్యూస్: జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. ఈసారి ఆ పార్టీ నుంచి మొత్తం 37 వార్డులకు గాను 27మంది అభ్యర్థులను పోటికి దింపారు. వార్డుల వారిగా వారి వివరాలు ఇలా ఉన్నాయి. 1 అనిరుధ్ రెడ్డి , 2 విజయ లక్ష్మి , 3 బి. రాజ్ కుమార్ రెడ్డి , 4 బి. మంజుల , 5 పి. స్వప్న , 6 మంగలి మాధురి , 7 సతీష్ రాథోడ్ , 8 ఈ. సంగీత , 10 మఠం నందీశ్వర్ , 12 అకాశ్ , 13 సురేష్ పూరి , 15 డి. కిరణ్ కుమార్ , 16 బి. భవాని ,18 గొడ్కే జయశ్రీ ,22 ఎం. మారయ్య , 23 ఎం. భవానీ గౌడ్ , 24 పి. పద్మ , 25 ఏ. మహేష్ , 26 ఈ. చంద్రశేఖర్ , 27 దేశపాండే సురేఖ , 28 బొగ్గుల సంతోష్ , 29 ఉమారాణి , 30 లావణ్య నాయక్ , 31 సోమ అనిల్ , 32 బండి అలివేలు మంగ , 36 అప్పం శ్రవణ్ , 37 ఆర్. సునీల్



## బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఎంఐఎం నాయకులు

### సమన్వయంతో పని చేయండి పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి ఫిబ్రవరి 3 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని ఐదో వార్డుకు చెందిన ఏఐఎంఐ ఎం పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీలో చేరారు సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే గ్రాఫ్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బాసిత్ ఐదో వార్డ్ టిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి యూనిస్ ఆధ్వర్యంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సమక్షంలో అధికారికంగా టిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ టిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ సంగారెడ్డి మున్సిపాలిటీ 38 వార్డుల్లో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఆయన సూచించారు సమన్వయంతో పనిచేసి భారీ మెజార్టీతో అభ్యర్థులను గెలిపించుకొని రావాలని పార్టీ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు ఎంఐఎం పార్టీలో చేరిన నాయకులు షేక్ షరీఫ్ తో పాటు సయ్యద్ జాఫర్ హుస్సేన్ సయ్యద్ సలీముద్దీన్ అజ్ అబ్బాస్ రాజితోద్దీన్ రుషి నబి మజీద్ ఖలీల్ జాకీర్ ఇమ్రాన్ సుమారు 50 మందికి పైగా టిఆర్ఎస్ పార్టీలో చేరారు.

## రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గజ్వేల్ ఫిబ్రవరి 3 మనం న్యూస్ : గజ్వేల్ పరిధిలో ఆయా గ్రామాల్లో బుధవారం రోజున విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని గజ్వేల్ విద్యుత్ శాఖ ఏడీఈ జగదీశ్ ఆర్య తెలిపారు. బెజుగామ 33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రాయపోల్ మండలం లింగారెడ్డిపల్లి, గజ్వేల్ మండలం జాలిగామ, బయ్యారం, చిన్నారెపల్లి, బెజుగామ గ్రామాలలో త్రీఫేజ్ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. రైతులు విద్యుత్ శాఖ అధికారులతో సహకరించాలని కోరారు.



## నేషనల్ హైవే ను పరిశీలించిన అధికారులు



గజ్వేల్ ఫిబ్రవరి 3 మనం న్యూస్ : గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, ఏఈ కరుణ, మరియు నేషనల్ హైవే 161 సివిల్ కాంట్రాక్టర్ తో కలసి సిద్దిపేట జిల్లా పరిధిలోని నేషనల్ హైవే 161ఏ ఏ రోడ్డు జగదేవపూర్ నుండి నాచారం వరకు రోడ్డును పరిశీలన చేయడం జరిగింది. ఎక్కడెక్కడ రోడ్డు పాడైపోయింది ఎక్కడెక్కడ రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలను పరిశీలించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి స్పీడ్ కంట్రోల్ చేయడానికి రబ్బర్ స్ట్రిప్స్ వేయడం గురించి ప్రణాళికలు తయారు చేయడం జరిగింది. త్వరలో రోడ్డు డ్యామేజ్ అయిన ప్రదేశాలలో రోడ్డు వేయడం జరుగుతుంధని , ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం




సంగారెడ్డి ఫిబ్రవరి 3 మనం న్యూస్ ప్రతినిధి : అంతర్జాతీయ కేన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా ప్రాంగణం, సంగారెడ్డిలో నీ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ కేన్సర్ వ్యాధి ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వేగంగా వ్యాపిస్తున్న ప్రాణాంతక వ్యాధిగా మారిందని తెలిపారు. అయితే కేన్సర్ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి సరైన వైద్య చికిత్స తీసుకుంటే పూర్తిగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా మహిళలు , యువత ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు , అధ్యాపకులు కేన్సర్ వ్యాధి లక్షణాలు, కారణాలు, నివారణ చర్యలు ,ప్రారంభ దశలో గుర్తింపు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే బ్రెస్ట్ కేన్సర్ , సర్వికల్ కేన్సర్ పై ప్రత్యేక అవగాహన కల్పించి, స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే యువతలో పెరుగుతున్న మౌత్ కేన్సర్, లంగ్ కేన్సర్ వంటి వ్యాధులకు ధూమపానం మరియు పొగాకు వాడకం ప్రధాన కారణమని తెలిపారు. కేన్సర్ వ్యాధి నివారణలో ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, క్రమమైన వ్యాయామం మరియు మానసిక ఒత్తిడి నియంత్రణ ఎంతో అవసరమని నిపుణులు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు మరియు చికిత్సా సౌకర్యాల గురించి కూడా విద్యార్థులకు వివరించారు. కేన్సర్ వ్యాధి పట్ల సమాజంలో ఉన్న అపోహలు మరియు భయాలను తొలగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు కేన్సర్ పై అవగాహన పెంపొందించేందుకు పోస్టర్లు , సమాచార పత్రాలు పంపిణీ చేయబడింది. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు మరియు సమాజానికి కేన్సర్ వ్యాధి నివారణపై అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులు కేన్సర్ నివారణపై ప్రతిజ్ఞ చేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రజల ఆరోగ్య పరిరక్షణ, న్యాయ అవగాహన మరియు సామాజిక సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా కార్యదర్శి బి. సౌజన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో కేన్సర్ వ్యాధిపై సమగ్ర అవగాహన పెంపొందించబడింది.

## బీఆర్ఎస్‌కు షాక్ -బీజేపీలో భారీ చేరికలు!

### 12వ వార్డులో బీఆర్ఎస్ నాయకుడు గట్టు మీది శ్రీనివాస్

### 50 మంది కార్యకర్తలతో బీజేపీలో చేరిక



సంగారెడ్డి ఫిబ్రవరి 3 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి పట్టణంలోని 12వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు గట్టు మీది శ్రీనివాస్ సుమారు 50 మంది కార్యకర్తలతో కలిసి భారతీయ జనతా పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి సాహితీ రాముకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ, ఆయనకు ఘన విజయం సాధించేలా కార్యకర్తలతో కలిసి కృషి చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. బీజేపీ నాయకులు, స్థానిక కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## అడుగడుగున జన నీరాజనం

### ప్రజల నుండి భారీ స్పందన

గజ్వేల్ ఫిబ్రవరి 3 మనం న్యూస్. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి నిర్వహిస్తున్న ఎన్నికల్లో రెండో వార్డ్ అభ్యర్థి గోలి మమత సంతోష్ కు అడుగులను జననీరాజనం లభిస్తుంది. రెండో వార్డ్ లోని ప్రతి వీధి వీధి పాదయాత్ర వాడు సభ్యులందరినీ ఆప్యాయతగా పలకరిస్తూ ముందుకు సాగుతున్న గోలి మమత సంతోష్ కు ప్రజల నుండి భారీ స్పందన లభిస్తుంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను ఇకముందు తాను చేయబోయే పనులను వివరిస్తూ ఓటర్లను ఎంతగానో ఆకర్షించుకుంటూ ముందుకు సాగుతున్నారు. రెండో వార్డు ప్రజలు కూడా తమకు కావలసిన అవసరాలను గోలి మమత సంతోష్ కు తెలుపుతూ వారి కి మద్దతు తెలుపుతూ ఓటు వేస్తామని ప్రజలే స్వచ్ఛందంగా తెలుపుతున్నారు. చివరి రోజు పార్టీ గుర్తులు కేటాయించేందుకు ఉపయోగించే బీఫాంలో కూడా ఈరోజు ఎన్నికల అధికారికి అందజేయడం జరిగింది.



# మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

**గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి**



గజ్వేల్ ఫిబ్రవరి 3 మనం న్యూస్ : మద్యం సేవించి వాహనాలు నడపవద్దు, నడిపి జీవితాలు నాశనం చేసుకోవద్దు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో వివిధ మండలాలకు చెందిన వ్యక్తులు వివిధ ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని బ్రీత్ ఎనలైజర్ తో చెక్ చేయగా మద్యం సేవించి ఉన్నట్లు రిపోర్ట్ రాగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మంది వాహనదారులకు మద్యం సేవించి వాహనాలు నడపడం వద్దని, మద్యం సేవించి వాహనాలు నడిపే వాహన డ్రైవర్ల పై 10 వేల రూపాయల జరిమానా కోర్టులో విధించడం జరుగుతుందన్నారు. మరియు ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని మీరు మీ కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో రెండవసారి దొరికితే 15వేల రూపాయల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. మరియు ఆరు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ ను సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. మైనర్ డ్రైవింగ్, చేయవద్దని తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు డ్రైవింగ్ లైసెన్ లేకుండా వాహనాలు నడిపే వారిని పట్టుకొని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ మేడం గారు 5000 రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ నిరేష్, ఏఎస్ఐ జగదీశ్వర్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సమైక్య భవనానికి భూమి పూజ

**కాంగ్రెస్ తోనే గ్రామీణాభివృద్ధి**

**మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పర్వీన్ చోటుమియా**



మనం న్యూస్ వట్పల్లి ఫిబ్రవరి03:- కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని రేగోడ్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పర్వీన్ చోటుమియా అన్నారు. మంగళవారం నాడు మండల కేంద్ర పరిధిలోని కొండాపూర్ గ్రామంలో మహిళా సమైక్య భవనం, పాఠశాల కంపౌండ్ వాల్ మంజూరైనట్లు తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. వడ్డీ లేని రుణాలు వంటి పథకాలు ఇందుకు నిదర్శనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, వడ్డీ లేని రుణాలు వంటి పథకాలు ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన అభివృద్ధి పనులను ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వేగంగా చేపడుతోందని వారు స్పష్టం చేశారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పండరీ, పిఆర్ ఏఈ విజయ కుమార్, ఏఎంసి డైరెక్టర్లు గంజి సంగమేశ్వర్, ఫాజిల్, ఉప సర్పంచ్ వినాయక్ రావు, నాయకులు బోయిని సాయిలు, పండరీ రావు, ఉప్పరి రాజు, వీరప్ప, రాములు, దశరథ్ నాయక్, ర్యాకల బేతయ్యా, తదితరులు పాల్గొన్నారు.

# సుల్తాన్పూర్‌లో ఉపాధిహామీ పనులు

**ఉపాధి పనులను ప్రారంభిస్తున్న గీతా రాణి రమేష్**

చౌటకూర్ ఫిబ్రవరి 03 (మనం న్యూస్) మండల కేంద్రమైన చౌటకూరులో మంగళవారం గ్రామ సర్పంచి గీతా రాణి రమేష్ ఉపాధిహామీ పనులను ప్రారంభించారు. సర్పంచి శ్రీకారంచుట్టారు. ఈసందర్భంగా సర్పంచి గీతా రాణి రమేష్ మాట్లాడుతూ ఎండతీవ్రత పెరుగుతున్నందున ఉదయం7గంటల నుంచి 11గంటలవరకు నిత్యం 307 రూపాయల కూలీ పడేలా పనులు పూర్తిచేసుకునేలా కూలీలు తగుచర్యలు తీసుకోవాలని సూచించారు. కార్య క్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కిషన్ ఉప సర్పంచ్ గొల్ల మహేష్ యాదవ్ వార్డ్ మెంబర్ సుజాత ప్రభు సద్దాం బైరకిషన్ చిన్నంరెడ్డి యూత్ అధ్యక్షుడు మంగలి మహేష్ మైనారిటీ అధ్యక్షుడు ఎండి రషీద్ కాంగ్రెస్ కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.



## వాహనాల్లో ఓటర్ల తరలింపు నేరం : సిఐ రవికుమార్

గజ్వేల్ ఫిబ్రవరి 3 మనం న్యూస్ : వాహనాల్లో ఓటర్ల తరలింపు నేరం అని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించినట్లు గజ్వేల్ సిఐ రవికుమార్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో, అభ్యర్థులు వాహనాల ద్వారా ఓటర్లను పోలింగ్ బూత్‌కు తరలించడం నేరమని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) స్పష్టం చేసింది. కుల, మత, భాషా పరమైన విభేదాలను సృష్టించేలా ప్రచారం చేయకూడదని సూచించింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం 2026 నాటి నూతన ఎన్నికల నియమావళిని ఎస్ఈసీ విడుదల చేసింది. ఈ నిబంధనలు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి ఫలితాలు వెలువడే వరకు అమలులో ఉంటాయి. నియమాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఈసీ హెచ్చరించింది.





# ఆనందంగా జీవించండి..!

**పీఠాధిపతి డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి**

**భక్తిశ్రద్ధలతో మృత్యుంజయ యజ్ఞం**

ఝరాసంగం. ఫిబ్రవరి 03మనం. న్యూస్ : మనిషి జీవితంలో మనసు శాంతిగా ఉంటేనే నిజమైన ఆనందం లభిస్తుంది. భగవంతుని నామస్మరణతో, సేవాభావంతో జీవిస్తే జీవితం సార్థకమవుతుందని, ప్రతి ఒక్కరూ ఆనందంగా జీవించాలని సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర్ డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. మంగళవారం మాఘమాస బహుళ విదియ సందర్భంగా లోక కళ్యాణార్థం లక్ష జప మృత్యుంజయ యజ్ఞం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ యజ్ఞంలో గణపతి పూజ, పుణ్యావచనం, యాగశాల ప్రవేశం, హోమాలు, అవాహనలు నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య మధ్యాహ్నం 1:21 నిమిషాలకు పూర్ణాహుతి చేశారు. ప్రతి ఒక్కరు రోజు చిరునవ్వుతో మొదలుపెట్టి, సత్యం, ధర్మ మార్గంలో నడిస్తే ఆనందమే మన సహచరుడవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, పూజ్యశ్రీ నందిని శ్రీగిరి మాతాజీ, ఉత్సవ కమిటీ సభ్యులు రమేష్ పాటిల్, కోట శ్రీనివాస్, ఎల్లన్న, నాగన్న పాటిల్‌తో పాటు జహీరాబాద్, నారాయణఖేడ్, బీదర్, సంగారెడ్డి, ఝరాసంగం తదితర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రక్కన వ్యర్థాలు పారబోత

**జరిమానా విధింపు**

ఐడిఏ బొల్లారం, ఫిబ్రవరి 3, (మనం న్యూస్) : గ్రేటర్ బొల్లారం పరిధిలో వ్యాపారస్తులు నిబంధనలు అతిక్రమిస్తూ పర్యావరణం కి ఇబ్బందులు కలిగించడంపై స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం అరటి చెట్ల వ్యర్థాలు ట్రాలీ లో తీసుకొచ్చి నిబంధనలకు విరుద్ధంగా పారవేయడంపై ఫిర్యాదులు అందుకున్న శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ సదరు వ్యక్తికి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ ఆదేశాల మేరకు వెయ్యి రూపాయలు జరిమానా విధించారు. బహిరంగ ప్రదేశాల్లో ఏదేచ్ఛగా వ్యర్థాలు వేయడంపై శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వచ్ఛతకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న వ్యక్తులను ఉపేక్షించేది లేదని మండిపడ్డారు. పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్వచ్ఛతతో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# మజ్లిస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నేత మృతి పట్ల పలువురి సంతాపం



జహీరాబాద్ ఫిబ్రవరి 3 మనం న్యూస్: మజ్లిస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే సయ్యద్ అఫ్జర్ పాషా ఖాద్రి ఆకస్మిక మృతి పట్ల జహీరాబాద్ ప్రాంత ఆ పార్టీ నాయకులు తీవ్ర సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. సయ్యద్ అఫ్జర్ పాషా ఖాద్రి ఆకస్మిక మృతితో తమ పార్టీకి తీరని లోటని వారు తమ సందేశంలో పేర్కొన్నారు. అతని మృతి పట్ల వారు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇలా తమ సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని ప్రకటించిన వారిలో జహీరాబాద్ మజ్లిస్ పార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ మొహియొద్దీన్ గౌరీ, జహీరాబాద్ నియోజకవర్గం మజ్లిస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అత్తర్ అహ్మద్, ఆమెర్ బిన్ అబ్దుల్లా, షేక్ అక్బర్, మొహమ్మద్ షరీఫ్, మాజీద్ పటేల్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా మీ-సేవ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొయిన్ జన్మదిన వేడుకలు

జహీరాబాద్ ఫిబ్రవరి 3 మనం న్యూస్: తెలంగాణ మీ-సేవ సంక్షేమ సంఘం (వెల్ఫేర్ అసోసియేషన్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ మొయిన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం నాడు అతని జన్మదినాన్ని పురస్కరించుకుని మాజీ ఐడిసి ఛైర్మన్ మొహమ్మద్ తన్వీర్ స్వగ్రహంలో వారి ద్వారా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద -కేక్' ను కట్ చెయ్యడం జరిగింది. ఒకరి నొకరు కేక్ తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మర్రి బాల్ రెడ్డి, బిజీ సందీప్ కుమార్, గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసికొల్లాసానికి దోహదం

### మెజెస్టిక్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్8 విజేతగా దిగ్వాల్




జహీరాబాద్ ఫిబ్రవరి 3 మనం న్యూస్: గత వారం రోజులుగా కోహీర్ మండలంలోని దిగ్వాల్ గ్రామంలో అత్యంత ఉత్సాహంగా సాగిన 'మెజెస్టిక్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్-8 మంగళవారం నాడు ముగిసింది. హోరాహోరీగా సాగిన ఈ టోర్నీలో ఫైనల్ విజేతగా దిగ్వాల్ నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 40 గ్రామాల జట్లు పాల్గొని తమ ప్రతిభను చాటాయి. సెమీఫైనల్స్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన దిగ్వాల్ మరియు రంజోల్ జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి క్రీడాభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మైదానం అంతా ఈలలు, కేకలతో మార్మోగింది. చివరి వరకు ఉత్కంఠగా సాగిన పోరులో రంజోల్ జట్టుపై దిగ్వాల్ జట్టు ఘనవిజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. మ్యాచ్ అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో దిగ్వాల్ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు మరియు గ్రామ పెద్దలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విజేతలకు ట్రోఫీలను అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం వల్ల యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం వెలుగులోకి వస్తుందని దిగ్వాల్ గ్రామ 10వ వార్డు సభ్యులు గాబ్రియేల్ పేర్కొన్నారు. టోర్నీని విజయవంతంగా నిర్వహించిన ఆర్గనైజర్లను ప్రత్యేకంగా అభినందించారు. ఓటమిని దిగమింగుకుని క్రీడా స్ఫూర్తిని చాటిన రంజోల్ జట్టును కూడా వారు కొనియాడారు. చివరగా, టోర్నీలో పాల్గొన్న 40 గ్రామాల ఆటగాళ్లకు మరియు నిర్వహణ కమిటీ షారుక్, మోసిన్, నర్సిములు, ఖయ్యాంలను అభినందించారు గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జహీరాబాద్ షబేబరాత్



జహీరాబాద్ ఫిబ్రవరి 3 మనం న్యూస్: జహీరాబాద్, కోహీర్ పట్టణాలతోపాటు కోహీర్, జహీరాబాద్, మొగుడంపల్లి, ఝరాసంగం, న్యాల్ కల్, మండలాల్లోని అన్ని గ్రామాల్లో మంగళవారంనాడు రాత్రి షబేబరాత్ జాగరణ రాత్రోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు తమ, తమ ప్రాంతాల్లోని మస్జిదుల్లో ప్రత్యేక ప్రార్థనలు కూడా చేశారు. అంతకు ముందు వారు ఈషాకీ నమాజ్ చదివారు. అనంతరం షబేబరాత్ ప్రాముఖ్యతపై అనేక మస్జీదుల పేష్ ఇమామ్ లు సవివరంగా తమ ప్రసంగాల ద్వారా వివరించారు. ఈ రాత్రి ప్రతి ఒక్కరూ తమ జీవితంలో చదువుకోలేని నమాజులను ప్రత్యేకించి చదువుకోవాలని, సున్నత్, నఫీల్ నమాజులతోపాటు ఖురాన్ పఠనం కూడా చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయని ఆనాడే మొహమ్మద్ ప్రవక్త స్పష్టం చేశారని ఇస్లాం మత పండితులు ముఫ్తీ ఖలీల్ ఉర్ రహమాన్ పేర్కొన్నారు. ఈ షబేబరాత్ రాత్రి సంపూర్ణంగా జాగరణ చేస్తే అల్లాహ్ తన భక్తుల పాపాలను క్షమిస్తారని మరణించిన వారి ఆత్మల కోసం ప్రార్థించాలని ఆయన పేర్కొన్నారు అంతే కాకుండా ప్రతి ఒక్కరూ ప్రత్యేక ప్రార్థనలు నా మనస్ఫూర్తిగా పఠనం వంటి ఆచరణలు మనస్ఫూర్తిగా చేస్తే ఆ దేవుడు అన్ని పాపాలను క్షమిస్తారని, మరణించిన వారికి కూడా దాని ఫలితాలు ఇస్తాడని ఆయన చెప్పారు. అంతే కాకుండా ఆ దేవుడు వచ్చే సంవత్సరం నాటికి రోజువారి అవసరాల గురించి ప్రతి మనిషికి కావలసిన అన్నపానీయాలు, నేను, ధాన్యాలు ఇచ్చే జాబితాను ప్రకటిస్తాడని ఆయన వివరించారు. ఎవరెవరు జీవిస్తారు, ఎవరె-వరు మరణిస్తారు, వారి మరణ, జన్మ తేదీలను కూడా ఆ దేవుడు రచిస్తాడని ఆయన పేర్కొన్నారు. మొత్తంగా జహీరాబాద్ ప్రాంతంలోని మస్జీదులలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ షబేబరాత్ జాగరణ దినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో పాటించడం జరిగింది.



# కృష్ణ భక్తి కలిగి ఉండడమే యోగం : విభిషణ్ ప్రభుజీ



జహీరాబాద్ ఫిబ్రవరి 3 మనం న్యూస్: శ్రీకృష్ణ భగవానుని పట్ల భక్తి కలిగి ఉండి కృష్ణ భక్తి రస భావితులైన వారే యోగులని సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ మందిరం ప్రతినిధి విభిషణ్ ప్రభుజీ వ్యాఖ్యానించారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో స్థానిక సాయిరాం కాలనీలో 192వ నగర సంకీర్తన కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా కాలనీలోని పోచమ్మ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సత్సంగ సమావేశంలో ఆయన భక్తులనుద్దేశించి ప్రవచించారు. ఊహ కల్పితమైన విషయాలను అన్వేషిస్తూ కాలాన్ని వృథా చేయకుండా భగవన్నా మాన్ని జపిస్తూ మనః శాంతిని పెంపొందించుకోవాలని హితవు పలికారు. కృష్ణ పరమాత్మ యందు గల భక్తి భావం చేత ఇంద్రియాలన్ని నిగ్రహించబడుతాయని పేర్కొ న్నారు. మండుతున్న అగ్ని సమస్తాన్ని భస్మీపటలంచేయు రీతిగా యోగి హృదయస్థులైన వారు సర్వ పాపములను భస్మము చేసుకొంటారని అంబరీష మహారాజు వృత్తాంతాన్ని సోదాహరణంగా వివరించారు. జీవికి ఉన్న వాక్కుతో భగవన్నామ ఉచ్చారణ, చేతులతో మందిరం శుభ్రపరచడం, చెవుల ద్వారా దేవుడి కథలు వినడం, కన్నుల ద్వారా సుందరమైన మదనమోహన రూపాన్ని తిలకించడం, ముక్కు ద్వారా దేవుడి పాదాల వద్ద ఉంచిన పూవుల వాసన గ్రహించడం, నాలుక ద్వారా భగవంతునికి అర్పించిన తులసి దళాల రుచిని చూడడం, ప్రయాణాల ద్వారా దైవదర్శనం లాంటివి చేయడం యోగ పరిధిలోనివేనని చెప్పారు. కలియుగ మహామంత్రాన్ని వీలైనన్ని ఎక్కువసార్లు జపించే విధంగా భక్తులు తమ ప్రయత్నాన్ని కొనసాగించాలని సూచించా రు. అంతకు ముందు కృష్ణ కీర్తనలు పాడుతూ శోభాయాత్ర నిర్వహించారు. రసరమ్య గీతాలకు అనుగుణంగా భక్తులు నృత్యాలు చేస్తూ తన్మయత్వంలో మునిగిపోయారు. అనంతరం జన్మదినాన్ని జరుపుకుంటున్న సంకీర్తన సభ్యులు జానారెడ్డి, ప్రవీణ్ లను భక్తులు ఆశీర్వదించారు.



### హుగ్గెల్లి లోనూ ఘనంగా పల్లె సంకీర్తన

జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ 157వ పల్లె సంకీర్తన ఘనంగా జరిగింది. ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో చేపట్టిన పల్లె సంకీర్తన లో గ్రామస్తులు ఆంజనేయ స్వామి మందిరం నుండి శోభాయాత్రగా బయలు దేరి గ్రామ వీధుల గుండా జాతీయ రహదారికి చేరుకొంది. శోభాయాత్ర ఆసాంతం భక్తిపూర్వక గీతాలను ఆలపిస్తూ సాగింది. చిన్నారులు నృత్యాలు చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం జానారెడ్డి అందజేసిన ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశారు.